# క్రీస్తు సంఘము

## (ఎంపిక మరియు ప్రక్రియ)

భాగం - 1

పాఠము-17




బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

### పాఠము – 17

# క్రీస్తు సంఘము (భాగం - 1)

## (ఎంపిక మరియు ప్రక్రియ)

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జేమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

ఈ రోజు మనం యేసు క్రీస్తు యొక్క సంఘాన్ని గూర్చి ధ్యానించుకుందాం, ఎందుకనగా యేసు ప్రభువు తనంతట తానే మొదటగా **"అతని సంఘము"** అని పలికెను.



## సంఘము అనగానేమి?

## ఎందుకు ఈ రోజుల్లో సంఘములలో ఎన్నో నామవర్గీకరణలు(Denominatons) లేదా వర్గాలు లేదా విభాగాలు(Divisions) వున్నవి?

## ఈ సంఘాలన్నీ కలపితే, అది యేసుక్రీస్తు వారి సంఘమౌతుందా?

## ఈ ప్రశ్నలకు జవాబులు ఏమిటి?

క్రింది వాక్యమును చదువుకొని మన పాఠమును ప్రారంభించుదాం-

**1 కొరంథీ. 12:12**

“ఏలాగు శరీరము ఏకమై యున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో... అవయవములన్నియు అనేకములై యున్నను ఒక్క శరీరమై యున్నవో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు.”


**అవును! క్రీస్తు యొక్క శరీరము...అనగా సంఘము, ఒక్కటే లేదా ఏకమై యుండుట అని పై వాక్యములో వ్రాయబడియున్నది.**

(**మీ గమనికకు:** ఆంగ్ల బైబిలు ప్రచురణలో ఈ వాక్యమునందు మెమ్బర్స్ (**members**) అనివుంది, **members= అవయవము, అంగములు, సభ్యులు**)

**క్రీస్తు శరీరమగు సంఘములో వుండవలసినటువంటి ఏకత్వన్నీ మీరు చూశారా?**



**ప్రపంచములో 370 లక్షల సంఘాలు మరియు 34,000 సంఘ వర్గాలు లేదా విభాగాలు ఉన్నాయి.**




మనం ఈ రోజుల్లో ఇటువంటి ఏకత్వమును సంఘాలలో చూడగలమా? ఎందుకు చూడలేము?

**ఈ రోజుల్లో ఇటువంటి ఏకత్వాన్ని చూడకపోవడనికి గల కారణాలేమి?**

**మనము ఈ నాటి పాఠంలో ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుందాం-**

**<u>మొదటిసారిగా</u>** మన ప్రభువైన యేసు స్వయాన తనే క్రింది వాక్యములో **"సంఘము(Church)"** అనే పదాన్ని పలికియున్నాడు, దీనిని చదువుతూ మన పాఠమును ఆరంభిదాం-

**మత్తయి 16:18**

**"...ఈ బండమీద నా సంఘమును కట్టుదును,..."**

అవును! ఈ వాక్యములోనే యేసు **"సంఘము"** అను పదము **మొదటసారిగా** పలికెను!

**ఈ పదాలకు అర్థమేమి?**

**"ఈ బండమీద" అనుదానికి అర్థమేమి?**

**ఈ రోజుల్లో మనం చూస్తున్న <u>కట్టబడిన భవనాలు</u> <u>"సంఘానికి"</u> అర్థమా?**

**ఉదాహరణకు: సెయింట్. పట్రిక్ సంఘము, ట్రినిటి సంఘము, ఎ జి సంఘము, చర్చి అఫ్ సౌత్ ఇండియా మెదెక్, కల్వరి టెంపుల్,...మొదలగునవి**





**ఈనాడు క్రైస్తవులలో చాలా మంది కట్టడములను సంఘముగా పరిగణిస్తున్నారు.**

**ఇది నిజమా?**



మనమిప్పుడు "ఈ బండమీద" అను ఈ పదములను గురించి చూసినట్లతే, **రోమన్ కాథలిక్ సంఘస్తులు(The Roman Catholic Church)** ఈ **"బండ" అపోస్తులడైన పేతురుని** సూచిస్తుందనియు, యేసు భూమిపై తన సంఘానికి పేతురుని **శిరస్సుగా** లేదా **నాయకుడిగా** లేదా **అధిపతిగా** నియమించెననియు **వాదిస్తున్నారు.**

కాబటి **పోప్(popes)** లందరు తమను సంఘానికి శిరస్సుగా లేదా నాయకులుగా లేదా అధిపతులుగా పేర్కొనుచు, అపో. పేతురుని **మొదటి పొప్** అని గుర్తించుచున్నరు.



**ఇది నిజమా?**

మనం ఈ ప్రకటన యొక్క **పూర్వోపరాలు** అర్థం చేసుకోవాలంటే, **<u>ఈ వాక్యమునకు కొన్ని వచనలు వెన్నక్కి వెళ్ళి</u>** చదవాలి-

కావున క్రింది వాక్యమును చదువుదాం-

## మత్తయి 16:13-17

**"యేసు ఫిలిప్పుదైన కైసరైయ ప్రాంతములకు వచ్చి - మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా, వారు - కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు, లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి... అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువనిచెప్పెను. అందుకు యేసు -సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు. "**

అవును! ప్రభువు తనను వెంబడించునటువంటి గొప్ప జన సమూహము అతనిని గూర్చి ఏమనుకొనుచున్నారని విచారణ చేస్తున్నాడు.

అయితే దానికి జవాబు ఇలగున్నది, ఆ **జన సమూహమునకు** యేసు ఎవరు అనే దానిని గురించి **అస్పష్టత** లేదా **తారుమారు ఆలోచనలు** కలిగియున్నారు...

మరియు ఆయన యొక్క **నిజమైన గుర్తింపును** తెలియకున్నారు !!

తరువాత యేసు తనకు **సన్నిహితులగు**
- తన **శిష్యులను**



**“తనని ఎవడని చెప్పుకొనుచున్నారని” అడిగెను?**

**అందుకు పేతురు ఈ విధంగా ప్రత్యుత్తరమిచ్చాడు -**

“నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువనిచెప్పెను”

అవును పేతురు చెప్పినటువంటి ఈ మాటలకు ప్రత్యుత్తరముగా, యేసు **ఆ మాటలు** చెప్పెను -

**మత్తయి 16:18**

**“మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును,...”**

అవునండి! యేసు పేతురును సంఘమునకు శిరస్సుగా లేదా **నాయకుడిగా** లేదా **అధిపతిగా నియమించెనని** చెప్పుటకు ఈ వాక్యమునే తీసుకొనుచున్నారు.

ఈ సంగతులను పరిగణలోనికి తీసుకున్నప్పుడు మాత్రమే మనం గ్రహించగలం మరియు **గుర్తించగలం** ప్రభువు చెప్పినటువంటి ఈ మాటలు

**"ఈ బండ మీద..."**

## అని అనగా సంఘము బండ మీదనే గాని బండ క్రింద కాదు !!

అంటే **ప్రభువు** అపో. పేతురును **తలరాయిగా** సూచించుట లేదు కాని, సంఘము యొక్క నిర్మాణము ఈ బండ **మీద** నిలబడునదిగా మరియు పైన **కట్టబడునదిగా** వుంటుంది.



అవును! ఇది **పునాది రాయి** కట్టడము యొక్క మొత్తం భారాన్ని భరించునదిగా సూచిస్తున్నది.

## సంఘమునకు పేతురు పునాది రాయా?

సమాధానం క్రింది వాక్యంలో చదువుకుందాం-

**1 కొరంథీ. 3:11**

**"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ఈ పునాది యేసుక్రీస్తే."**

అవును! యేసు **మాత్రమే** సంఘమునకు **పునాదిగా** ఉన్న **"రాయి"**.

**కచ్చితంగా, పేతురు సుమారు 2000 వేల సంవత్సరాలుగా సంఘమంతటి యొక్క భారాన్ని భరించుట లేదు.**

యేసు ప్రభువుకు మాత్రమే సాధ్యమగును, దీనిని గూర్చి క్రింది వాక్యంలో చదువుకుందాం.

**మత్తయి 28:20**

**"...ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడా ఉన్నానని వారితో చెప్పెను."**

అవును! పేతురు కొన్ని సంవత్సరాలే జీవించి, అటుతర్వాత **మరణించాడు.**

సదా కాలము **జీవించుచున్న వారు** మాత్రమే – అనగా యేసు **మాత్రమే** సువార్త కాలములో సంఘము యొక్క **భారాన్ని** భరించగలడు, అనగా అది ఇప్పటికి సుమారు **2000 సంవత్సరములుగా** భరించుచున్నాడు.

మరియు దీనితో పాటు యేసుప్రభువు మాటలను **మత్తయి 16:18వ** వాక్యంలో చదివినప్పుడు–

గ్రీకు భాషలో చూసినట్లైతే...<u>యేసు ప్రభువుగారు నిజంగా ఏమి చెప్పుచున్నారో</u> గ్రహించగలం!

**ఇది మరి ఏ భాషల్లోనూ స్పష్టంగా లేదు!**

**తెలుగు భాషలో దీనిని చూస్తే ఇది -**

**"మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును,..."**

**గ్రీకు భాషలో దీనిని చూస్తే ఇది -**

**"మరియు నీవు <u>పెట్రోస్</u>("Petros" అనగా ఒక చిన్నరాతి బండ), ఈ <u>పెట్రా</u>("Petra" అనగా ఒక పెద్దరాతి బండ లేదా బండరాయి) మీద నా సంఘమును కట్టుదును,..."**

ఇక్కడ ఆ రెండు పదాలలోని **అర్థములలో వ్యత్యాసం** చూశారా?

ప్రస్తుతం యేసు ప్రభువు మాటల్లో **"నా సంఘము"** అను దానికి **తిరిగి వద్దాం.** మరియు దానిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించుదాం.

**యేసు ప్రభువు "నా సంఘములు" అని బహువచనము ఉపయోగించాడా?**

**లేదు ! అలా చెప్పలేదు!**

అయితే, ఎందుకు ఈ రోజుల్లో అనేక క్రైస్తవ సంఘలున్నాయి?...యరియు ఎందుకు ఆ సంఘాల మధ్య **ఐకమత్యము** లేదు?

**ఈ రోజు సంఘం అనేక విభాగాలుగాను మరియు వర్గాలుగాను ఎందుకున్నది?**

దీనికి జవాబును ఆదిమ సంఘములో మాత్రమే చూడగలం క్రింది వాక్యం ప్రకారం–

## 1 కొరంథీ. 3:3,4

**"మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీరసంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా? ఒకడు - నేను పౌలువాడను, మరియొకడు - నేను అపొల్లోవాడను, అని చెప్పునప్పుడు మీరు ప్రకృతిసంబంధులైన మనుష్యులు కారా?"**

అవును! అప్పటినుండే **మన ప్రభూవైన యేసుని మరియు ఆయన మాటలను అనుసరించక - నాయకులను** అనుసరించు ధోరణి ప్రారంభమైనది.

ఈ రోజు దాదాపు **2000 వేల సంవత్సరాల** తరువాత సంఘము యొక్క చరిత్రను చూచినట్లైతే

- రోమన్ క్యాథలిక్ సంఘము (**RC Church**)...ఒక **విభాగముగాను**
- ...మరియు ప్రొటెస్టంటు సంఘములోనే దాదాపుగా...**750 కన్నా ఎక్కువ విభాగములున్నవి.**

అవును! కొందరు **క్యాథలిక్** అని,...మరికొందరు **లూథరన్** అని,...ఇంకా కొందరు **సియస్ఐ(Church Of South India)** అని...ఇంకొంతమంది **పెంతికోస్తు** అని,...మరి కొందరు **మెథడిస్ట్** అని...మొదలైనవిగా చెప్పుకొంటూ వెళ్ళవచ్చు...వీరందరు ఆయా సంఘలకు చేందినవారమని చెప్పుకొనుచున్నారు.

**ఈ రోజు ఒక క్రైస్తవుడు మరియొక క్రైస్తవ సోదరున్ని కలిసినప్పుడు మొదటగా అడుగు ప్రశ్న ఏమిటంటే -**

**నీవు యే సంఘము లేక యే క్రైస్తవ సంఘ విభాగము/వర్గమునకు చెందిన వాడవు?**

ఇలాంటి ప్రశ్న ఆది కాల సంఘములో - అనగా అపోస్తలుల
రోజుల్లో అడిగే వారా?

**లేదు! అనే దీనికి సమాధానం.**

**మరి అప్పుడు అక్కడ ఒకే ఒక్క సంఘము మాత్రమే ఉండెను, అదియే యేసు క్రీస్తు యొక్క సంఘము, దానినే యేసు**

**"నా సంఘము"** అని మత్తయి 16:18వ వాక్యములో పలికెను.

కావున ఈ రోజు ఆ **ఒక్క సంఘము** - **ఒక్క శరీరంగా** వున్న వాటి సంగతేంటి?

**అది ఎక్కడ వుంది? నీవు తెలుసుకోవాలనుకుంటున్నావా?**

**ఆ ఒక్క సంఘముగా** వున్న దానిని గురించి లేఖనములో చదివి కనుగోందాం-

**హెబ్రీ. 12:23**

"పరలోకమందు వ్రాయబడియున్న (పేర్లు) జ్యేష్ఠుల సంఘమునకును...,"

అవును! ఇదియే **"యేసు క్రీస్తు యొక్క సంఘము"** -

**కొలస్సీ. 1:18లో** - "...మృతులలోనుండి లేచుట (విషయము) లోను ఆదిసంభూతుడుగా లేచినవాడు."

ఈ సంఘము యేసు యొక్క **"శరీరము"** - దానినే ఆయన
**"నా సంఘముగా"** అని పిలుచుచున్నాడు.

**అందులో సభ్యత్వం కలిగిన వారి పేర్లు పరలోకమందు వ్రాయబడియున్నది !!**

అవును! ప్రవచనంలో **ప్రభువుతో పాటు** సంఘమును గూర్చి
క్రింది వాక్యంలో చదువగలము-

**ప్రకటన 17:14**

"వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునై యున్నందునను, తనతోకూడ ఉండినవారు పిలువబడినవారై, యేర్పరచబడినవారై, నమ్మకమైనవారై యున్నందునను,..."

అవును! ఇది ప్రవచనాత్మకంగా భవిష్యత్తులో యుద్ధ మందు ఉన్న **"గొఱ్ఱెపిల్ల".**

## దీనికి అర్థమేమిటి?

ఇది **భవిష్యత్తులో "గొఱ్ఱెపిల్ల"తో** పాటు ఉన్నప్పుడు **యేసుక్రీస్తు యొక్క సంఘము** మహిమపొందుటను సూచిస్తుంది.

అయితే, ఇప్పుడు ఈ సంఘమును ఎలా వివరించగలము?

వీరు **పిలవబడి, ఏర్పరచబడి** మరియు **నమ్మకమైన** వారని చదువుకున్నాం.

ఇది యేమి అర్థం కలిగియున్నది?

ఇది సంఘము యొక్కయు, క్రైస్తవుల యొక్కయు మరియు **యేసుక్రీస్తుతో పాటు తన రాజ్యములో మహిమపొందబోవు** సభ్యుల యొక్కయు **<u>మూడు దశల</u> అభివృద్ధిని** సూచించుచున్నది.

**అవును! ఇదియే నిజమైన సంఘము అనగా క్రీస్తు శరీరమును గూర్చిన <u>రహస్యమై</u> యున్నది.**

ఈ **మూడు** దశలను గూర్చి ప్రస్తుతం మనం వివరంగా సంభాషించుకుందాం.

ఈ రోజు మనం ఈ పాఠము యొక్క **సగ** భాగమును ధ్యానించుకుందాం...మరియొక్క సగం **రెండవ భాగంలో** ధ్యనించుకుందాం.

1. **పిలువబడినవారు** అనగానేమి? అనే ప్రశ్నతో ధ్యానమును ప్రారంభించుకుందాం-

వాక్యం చదువుకుందాం-

### మత్తయి 22:14

**"కాగా పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే అని చెప్పెను."**

అవును! ఇచ్చట **"పిలువబడిన"** తరగతికి చెందిన వారి యొక్క **మొదటి రెండు దశలు** మరియు వారి ఎన్నిక కూడ వున్నది.

**1. <u>"పిలువబడిన"</u> దశలో వున్న వారు <u>అనేకులు.</u>**

**2. <u>"ఏర్పరచబడిన"</u> దశలో వున్న వారు <u>కొందరే.</u>**

**"పిలువబడిన"** వారు అనగానేమి? మరియు ఈ **అనేకులు** ఎవరు? దీనికి జవాబును క్రింది వాక్యం చదువుకుందాం.

**యోహాను 15:19**

**"...అయితే మీరు లోకసంబంధులు కారుబీ నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకొంటిని అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది."**

లోకములో నుంచి ఎంపికను గూర్చి
యేసు మాట్లాడుతున్నారు.



ఈ **"పిలువబడిన"** తరగతికి చెందిన వారు **సువార్త సందేశమును** నమ్మి,

- యేసును తమ స్వంత రక్షకునిగా **అంగీకరించి,**
- ఈ లోక పాపము కొరకు సిలువపై ప్రాణమునిచ్చిన అతని మరణమందు **నమ్మిక** ఉంచి,
- మరియు యేసుపై **విశ్వాసము** కనుపరచెదరు.

వాస్తవానికి **"చర్చి(CHURCH)"** అను ఆంగ్ల పదము **"ఎక్లీషియా(EKKLESIA)"** అనే గ్రీకు పదం నుంచి వచ్చింది, దీని అర్థం **"భయటకు పిలుచుట"** లేక...**"ఎంపిక చేయుట"**.

# EKKLESIA

దీని అర్థం **“భయటకు పిలుచుట”** లేక...**“ఎంపిక చేయుట”.**



**కావున ఎవరైతే యేసుపై విశ్వాసంలో మొదటి అడుగు వేయుదురో వారే “పిలువబడిన వారు”, తరువాత వారు “విశ్వాసులు” అనే పేరుతో పిలువబడుదురు.**

**అందుకే మనం వీరిని గూర్చి...“అనేకులని” చదువుకున్నాం !!**

వారు అన్ని సంఘాలలో వున్నారు.

వారు యేసుపై **విశ్వాసముతో**,...తరచుగా ఆదివారములలో ఆరాధనకు హాజరై,... ప్రత్యేకమైన ప్రార్థనలకు మరియు ఉపవాస కూడికలకు కలుసుకొని,...దశమ భాగములను చెల్లిస్తూ మరియు...వారు నీతిగా జీవించుటకు ప్రయత్నించడం ద్వారా అధిక పాపము చేయకుండా వుండుటకు ప్రయత్నిస్తుంటారు.


ప్రముఖముగా ఇటువంటి వారిని **“విశ్వాసులు” అని పిలుస్తారు** !!

**వీరే “పిలువబడిన” తరగతి !!**



"అనేకులు" అనగా నేమి?
అవిశ్వాసులతో పోల్చినప్పుడు, వారు నిజంగా "అనేకులా"?
వారు అనేకులను అవిశ్వాసులతో పోల్చారా?

**ఇట్లు కావడానికి వీలు లేదు !!**




ఈనాడు, ప్రపంచంలో **1/3వ** వంతు జనాభా మాత్రమే క్రైస్తవులు మరియు భారత దేశంలో వారి నిష్పత్తి **2 శాతం** మాత్రమే !

కావున, ఎలా మనం "పిలువబడిన" వారి సమూహమును **"అనేకులు"** అని భావించగలం?

"అనేకులు" అన్న పదం "అవిశ్వాసులను" నిర్దేశించి **ఉపయోగించబడలేదు** కాని…దాని **తరువాత** తరగతిలో లేదా **దశల్లో** వున్న క్రైస్తవులను…అనగా **"ఏర్పరచబడినవారిని"** సూచిస్తూ చెప్పబడింది.

**అవును! "పిలువబడిన" వారు అనేకులతో పోల్చుకుంటే "ఏర్పరచబడిన" వారు కొందరే !**




మనము భారత దేశంలో సువార్త ప్రకటనను గమనించినట్లైతే, ఇది **మొదటి శతాబ్దంలోనే అపోసులుడైన తోమా** ద్వారా కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలలో ప్రారంభమైంది.

మనకు అపోస్తలుడైన తోమా పరిచర్య ఫలితంగా ఎంత మంది క్రైస్తవులుగా మారారన్నది నమోదు చేయబడలేదు. అటు తరువాత 18వ శతాబ్దం వరకు భారతదేశంలో క్రైస్తవులను గూర్చి ఎక్కువగా **ఏదియు** వినలేదు.

తరువాత **"పాధర్ ఆఫ్ మోడరన్ మిషన్స్ (Father of Modern Mission)"** అని పిలువబడే **విలియం కేరి(William carey, (1761-1834))** గారు ప్రచారము చేయుటకు గొప్ప ఆశక్తితో భారత దేశానికి వచ్చారు. మరియు **ప్రోటెస్టెటన్ట్(బ్యాప్టిస్ట్) (Protestant(Baptist))**గా ఉంటు పరిశుద్ధ గ్రంథములో **ఇరవై ఆరు(26) భారతీయ భాషల్లో అనువాదం చేసాడు.**

అవును! అతను భారత దేశంలోని **నానావిదాలైన భాషల యొక్క సమస్యలను** గ్రహించిన వాడై తనకు సాధ్యమైనంత వరకు అనేక భాషల్లో బైబిలును తర్జుమా చేయడానికి తన గురిని కేంద్రీకరించాడు.

కావున భారతీయులకు బైబిలు గ్రంథమును మరియు సువార్తను తమ స్వంత భాషల్లోనే చదవబడుటకు, అర్థం చేసుకోవడానికి వీలు కలిగింది !!



ఈ కాలము నుంచి భారతదేశంలో క్రైస్తవ్యం మరియు సంఘాల ఎన్నిక అభివృద్ధి చెందడం ప్రారంభమైనది.

**"పిలువబడిన"** తరగతిని మరల గమనించినప్పుడు, వారు క్రైస్తవ జీవితములో(లేదా **క్రీస్తువలె జీవించుట యందు) – విశ్వాసం అను మొదటి అడుగు** వేసినట్లు చూస్తున్నం.



కాని, వీరు **"క్రీస్తులో శిశువులుగా"** పిలువబడుతున్నారు, మరియు సాధారణమైన పిల్లలవలె **వీరు కూడ పాలు అవసరతను** కలిగియున్నారు.

ఆ **"పాలు"** గూర్చి క్రింది వాక్యంలో చదువుకుందాం.

**1 పేతురు 2:3**

**"...క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను... ఆ పాలను అపేక్షించుడి."**



అవును! **ఆత్మీయమైన** "శిశువులు" **"వాక్యము అను పాల ఆహారమును"** హృదయపూర్వకముగా కోరవలెను.

అవును! ఇది బైబిలు గ్రంథమునకు వారి **మొదటి పరిచయం.**

వారు **మొదటి సారిగా** బైబిలు గ్రంథమును చదవడం ఆరంభిస్తారు.

వారికి ఈ విధంగా చెప్పబడియున్నది –

**"వాక్యమను...ఆ పాలను అపేక్షించుడి"**

ఈ **"వాక్యమును – పాలు"** అనగానేమి? దీనికి జవాబును క్రింది వాక్యంలో కనుగొందాం –

## హెబ్రీ. 5:12/6:1-3

**"...మీరు పాలు త్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవారుకారు."**

**"కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవుని యందలి విశ్వాసమును, బాప్తిస్మములనుగూర్చిన బోధయు, హస్తనిక్షేపణమును మృతుల పునరుత్థానమును, నిత్యమైనతీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తునుగూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము. దేవుడు సెలవిచ్చినయెడల మనమాలాగు చేయుదము."**

**అవును!** ఇదియే దేవుని మొదటి సూత్రములు లేదా..."**దైవ వాక్యమలోని(oracles of God)" ప్రాథమిక సిద్ధాంతాలు.**

కావున **"విశ్వాసులందరు" బైబిలు గ్రంథమును ధ్యానించుటకు** ప్రోత్సాహించబడియున్నారు !!




అటు తరువాత ఒక **"విశ్వాసి"** యేసును గూర్చి, అతని జీవితం గురించి, బోధనల గురించి మరియు **నాలుగు సువార్త** పుస్తకాలలో పొందుపరచిన విధంగా కల్వరిలో ఆయన సిలువ మరణం గూర్చి చదివిన తరువాత...

....క్రమంగా పరిశుద్ధ గ్రంథంలో మిగిలిన భాగమైన-

**పౌలు, పేతురు, యోహాను మొదలైన వారి పత్రికలను** చదవడం ప్రారంభిస్తారు.

ఇలా చదవడం ద్వారా పరిశుద్ధ గ్రంథం ఒకరి వ్యక్తిగత **ఆలోచనలు, మాటలు, మరియు క్రియల యందు - వారి పాపపు స్థితి** యొక్క రూపమును కనుగొని **"అద్దం" వలె** చిత్రీకరించి చూపును.

అందువలన **వారి హృదయములో ఒక "శుద్ధీకరణ ప్రక్రియ" ప్రారంభమౌతుందని,** క్రింది వాక్యంలో చదువుకుందాం-

**ఎఫెసీ. 5:27**

**"...వాక్యముతో ఉదకస్నానముచేత దాని పవిత్రపరచి పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను."**

అవును! అందువలన **"విశ్వాసులు"** లేదా **"పిలువబడిన"** తరగతి **నీతిగల శ్రేష్ఠమైన జీవితమును గడపడానికి ప్రయత్నిస్తారు.**

దీనితో పాటుగా యేసుప్రభువుపై వారియొక్క విశ్వాసం **"నీతిమంతులుగా తీర్చబడుటకు"** నడిపించును.

"నీతిమంతులుగా తీర్చబడుట" **అనగానేమి?**


దీనికి **సమాధానం** క్రింది వాక్యంలో చదువుకుందాం-

**రోమా. 5:1**

**"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము."**

అవును! ఈ **"నీతిమంతులుగా తీర్చబడడం"** అనగా, **మనం అమూల్యమైన యేసు రక్తంపై విశ్వాసించడం ద్వారా పాప క్షమాపణపొందుకొనుటను సూచిస్తుంది.**

**ఇది దేవుడిచ్చు బహుమతి ! (అపో. 10:43)**



**కాని క్రైస్తవ జీవిత విధానములో స్థిరమైన అభివృద్ధి దేవుని యొక్క వాక్య జ్ఞానాన్ని అధిక పరుస్తుంది. అందువలన <u>లోతైన అవగాహణ</u> కలుగుతుంది, తరువాత చదువుకుందాం**

## యాకోబు 2:17

**“ఆలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును.”**

## దీనికర్థమేమి?

అవును! విశ్వాసం దాని **అభివృద్ధిలో “క్రియలను”** తప్పనిసరిగా చేర్చుకోవలెను.

ఇవి ఎటువంటి **“క్రియలని”** మీరు అడుగవచ్చు?

అనగా **స్వచ్ఛంధ పనులు** మరియు **సామాజిక సేవలు** అంటే సహాయపడడం, బీధలను పోషించడం, పాఠశాలలు ప్రారంభించడం, <u>అనాదాశ్రమం</u> నిర్వహించడం వంటి మొదలైన క్రియలా?

ఇవన్నియు **మంచి** క్రియలే కాని...దేవుడు క్రైస్తవుల్లో **ప్రత్యేకంగా** ఆశించునది ఇటువంటి “పనులు” **కాదు.**

## దేవుడు ఒక క్రైస్తవునిలో ఎటువంటి “క్రియలను” ఆశించుచున్నాడు?

.ఈ ప్రశ్న యేసుని అడిగి దానికి సమాధానంగా క్రింది వాక్యంలో చదువగలము-

## యోహాను 6:28

**“వారు - మేము దేవుని క్రియలు జరిగించుటకు ఏమి చేయవలెనని ఆయనను అడుగగా”**



**చూసారా! యేసు వద్ద కూడ ఇదే ప్రశ్నను అడిగియున్నారు !!**

ఈ ప్రశ్నకు యేసు ఇచ్చిన సమాధానాన్ని **వినడానికి** మనమందరం ఆశపడుచున్నాము కదా!

అవును! మనమిప్పుడు యేసు యొక్క ప్రత్యుత్తరమును క్రింది వాక్యంలో **గమనిద్దాం** –

**యోహాను 6:29**

**"యేసు – ఆయన పంపినవానియందు మీరు విశ్వాసముంచుటయే దేవుని క్రియయని వారితో చెప్పెను."**

అక్కడ, దేవుడు ఆశించు **"క్రియలు"** ఏదనగా,..

**"ఆయన పంపిన వానియందు మీరు విశ్వాసముంచుటయే..."**

కాని ఎవరైనా ఒకరు చెప్పవచ్చు–

**"ఇప్పటికే మేము అతనిని నమ్మియున్నామని"**

అవును! అది **నిజమేకాని**, "పంపిన వానియందు మీరు విశ్వాసముంచుట..." అనునది యేసు యందు **తీవ్రమైన విశ్వాసమును,** అనగా **ఆరంభ విశ్వాసము** కన్నా అత్యధికంగా మరియు గొప్పగా వుండాలని చెప్పుచున్నది.


అవును! ఈ **"ఆయన యందు విశ్వాసము"** అను వాక్యమును...**"అతని పై నమ్మకము"** అని ఇంకా చక్కగా తర్జుమా చేయవచ్చును మరియు...

అది మన బోధకుని యొక్క ఆజ్ఞలు మరియు మాటల యందు **విధేయతను, నమ్మకమును** తెచ్చు విశ్వాసమును సూచిస్తుంది.

అవును! ఈ సంగతులను చాలా స్పష్టంగా క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**యోహాను 8:31**

**"...మీరు నా వాక్యమందు (విధేయత) నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యము గ్రహించెదరు"**



అవును! అందువలన **"విశ్వాసులు"** వారి క్రైస్తవ జీవితంలో **అభివృద్ధి** చెందినప్పుడే...**"శిష్యులుగా"** ఉండగలరు, దీనిని గూర్చి క్రింది వాక్యంలో స్పష్టంగా చదువగలము–

## ఫిలిప్పీ 1:30

**"క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను."**



ఇది ఇంకా స్పష్టముగా–

## 1 పేతురు 2:21

**"ఇందుకు మీరు పిలువబడితిరి, క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలనుబట్టి నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను."**

**ఇది స్పష్టంగా లేదా?** అవును! "పిలువబడిన" వారి యొక్క విశ్వాస స్థితి మరియు "నమ్మకం" **యేసు అడుగుజాడలను అనుసరించే** దశకు **అభివృద్ధి చెందాలి** !

**ఈ "క్రియలను"**...దేవుడు ఆశించుచున్నాడు.

**విశ్వాసమునకు** ఇట్టి **"క్రియలను"** తప్పకుండా చేర్చుకొనవలెను.

**కాని మనం ఏమి చూస్తున్నాము?**

**యేసు అడుగుజాడలను వెంబడించడానికి దొరికిన ఈ సువర్ణ అవకాశమును - కొద్ది మంది మాత్రమే గ్రహించగలరు !**

అందువలన **అధిక సంఖ్యలో** క్రైస్తవ **విశ్వాసులందరు "పిలువబడిన"** మొదటి దశకు మాత్రమే వస్తారు మరియు **యేసుపై** వారికున్న **విశ్వాసమును** చూపిస్తారు.

“ఏర్పరచబడిన” వారు అను రెండవ దశను **కనీసం “చూడరు”** మరియు **“విశ్వాసులు”గా** మత్రమే మరణిస్తారు.

కాని ఈ రోజు మనం క్రైస్తవ జీవితంలో ఈ రెండవ దశయైన **“ఏర్పరచబడడం”** గూరించి లోతుగా ధ్యానించుకుందాం-

**తరువాత ధ్యానించుకోవడం మీకు ఇష్టం లేదా?**

**సరే! అయితే కొనసాగిద్దాం !**

**2.** **మత్తయి 22:14 – “...ఏర్పరచబడినవారు కొందరే”**

అవును! **“ఏర్పరచబడిన”** స్థితిలో...**“కొంత మంది”...క్రైస్తవులను మాత్రమే** కనుగొనగలము.

ఈ **“కొద్ది మంది”** భోధకుని మాటలను మరియు ఆజ్ఞలను విని...ఆయనకు **లోబడుతారు.**

**బోధకుడు తన శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞలను గురించి మనం ఏమని చదువుకొనియున్నాము?...**

బోధకుని మాటల్లోనే చదువుకుందాం-

**మత్తయి 16:24**

**“...ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువ నెత్తికొని నన్ను వెంబడింపవలెను.”**

అవును! బోధకుని **అనుసరించి** శిష్యునిగా మారాలంటే అది ఒకరు **“ఇష్టానుసారంగాను”** మరియు **వ్యక్తిగత ఎంపిక** గాను వున్నది.

ఇందులో **ఎవరి బలవంతము ఉండదు** లేదా ఇది **తప్పనిసరి కూడ కాదు !**

యేసుని **వెంబడించాలని** తీర్మానించుకొనిన తరువాత అతను లేక ఆమె ఏమి **చేయవలెను?**

**“తన్ను తాను ఉపేక్షించుకొని”**

అను వాక్యార్థమేమి?

ఇది కచ్చితంగా యేసు తనంతట తాను మొదటిగా చేసినటువంటిది.

దీనిని క్రింది వాక్యంలో చదువగలము–

**హెబ్రీ. 10:7**

**"అప్పుడు నేను – గ్రంథపుచుట్టలో నన్నుగూర్చి వ్రాయబడినప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాననంటిని."**



అందువలన యేసు తన **ఇష్టములను విడిచిపెట్టి** తండ్రి చిత్తమును చేపట్టెను.

ఇప్పుడు కూడా తన శిష్యులను **ఇదే విధంగా** చేయడానికి పిలుస్తున్నాడు !

అందువలన అపోస్తలుడైన పౌలు ఇలా చెప్పుచున్నాడు–

**రోమా. 12:2**

**"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."**

కాబట్టి **స్వయ ఇష్టము** అనునది "లోకపు ఆత్మ" – ఈ **స్వయము అను ఆత్మను క్రమముగా** నిరాకరించి, దేవుని చిత్తమును తెలుసుకొని దానిని చేయాలి.

అవును! ఒకరి భూసంబంధమైన జీవితములోని **"సొంత" ఆశలు, గురి** మరియు **ఆశయాలు**

**క్రమముగా నిరాకరించినప్పుడు**, దేవుని మాటలు గల – బైబిలులోని **దేవుని చిత్తమును** లేదా దైవీకా **ప్రణాళికను గ్రహించడానికి అవకాశమును** కనుగొంటాం.




కొన్ని భూసంబంధమైన కార్యములను దూరంగా ఉంచి...**సమయమును** మరియు స్నేహితులు, కుటుంబ సభ్యుల అభిమానమును **త్యాగం చేసి** ఆత్మీయమైన సమావేశములకు పోవుట వలన...ఈ "స్వయ" నిరాకరణ మొదలవుతుంది.

**మనం తీసుకొనే ప్రతి విధేయత పూర్వకమైన అడుగు కూడా దేవుని చిత్తమును స్పష్టంగా అర్థం చేసుకోవడనికి సహాయపడుతుంది.**

ఇది మనల్ని దేవుని చిత్తానికి **అప్పగించు** కోవడానికి, యేసు యొక్క **"అనుచరులుగా"** మారడానికి నడిపిస్తుంది.

**దీనినే ప్రతిష్ట చేసుకోవడం అంటాము.**

**తరువాత ఇది,....**

**"...తన సిలువ నెత్తికొని నన్ను వెంబడింపవలెను."**

అను వాక్యమును మనము నెరవేర్చుటకు సహాయపడుతుంది.

ఇది యేసుని మాదిరికరంగా చేసుకొని అనుసరించడానికి జీవిత **సమర్పణను** సూచించుచున్నది.

లోక రక్షకుడుగా కావడంలో ప్రభువు యొక్క **గొప్ప సమర్పణను,** ఈ యేసు సిలువ సూచిస్తున్నది.

**ఇక్కడ ఎలాంటి సమర్పణను గూర్చి చెప్పుచున్నారు?**

**<u>క్రైస్తవులందరు</u> <u>ప్రత్యక్షముగా</u> "సిలువను" మోయవలయునని దీనికర్థమా?**

కొందరు ఇదే ఆలోచనను కలిగియున్నారు!



అందుకే క్రైస్తవ అధ్యక్షులు (**Bishops**), రోమన్ కేథలీక్ మతాధికారులు(**Cardinals**), ఆర్చిబిషప్పు అనబడు క్రైస్తవ మతగురువు (**Arch Bishops**) మొదలలైనవారు, <u>తమ యొక్క మెడలోని గొలుసులో పెద్దదిగా లోహ సిలువను ధరించి యుంటారు</u> !



మరికొందరు **తమంతట తామే** గుడ్ ఫ్రైడే(**Good Friday**) నాడు సిలువకు వ్రేలాడదీసుకొని కొన్ని గంటలు తరువాత క్రిందకు దిగుతారు, ఇది ఎక్కువగా **ఫిలిప్పైన్స్** దేశములో జరుగుతుంది.

మరికొంత మంది తాము ఎక్కడికి వెళ్తారో ఆచోటుకు తమ వెంట **చెక్కతో చేయబడిన సిలువను మోసుకొని** వెళ్తారు.

కొన్ని సంవత్సరాల క్రితం ఒక వ్యక్తి ఇశ్రాయేలు దేశములో ఇలాంటి సిలువను మోసాడు.

## ఇది ఎలా సిలువ అవుతుంది? లేక సమర్పణకు ఎలా అర్థమిస్తుంది?

**"సిలువ" లేదా "సమర్పణ" ఇటువంటి అర్థమునిచ్చుచున్నదా?**

ఇచ్చుట అపోస్తలుడైన పౌలు యొక్క సమాధానాన్ని విందామా? అపోస్తలుడైన పౌలు క్రింది వాక్యంలో వివరిస్తున్నాడు.

**రోమా. 12:1**

**"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతనుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది."**

ఈ సజీవయాగము **"మీ శరీరములను"** లేదా **మానవ జీవితమును** మరియు దాని హక్కులను, అనుకూల ప్రయోజనములను బోధకుని సేవలో సమర్పించడాన్ని సూచిస్తున్నది.

**ఈ సమర్పణ చేయగల పరిమితిలోనే వున్నది-**




సమయం:... (ఎక్కువ సమయాన్ని ప్రభు సేవకు అంకితం చేయడం)

# ఆరోగ్యం
# HEALTH

...(బలము, కార్యకలాపంలో శక్తిని ఉపయోగించడం మరియు ప్రభు సేవకొరకు వివిధ స్థలములకు ప్రయాణం చేయడం.



# ఆస్తి
# WEALTH



...(ధనము, గృహము, ఆస్తులు, వాహనము మొదలైనవాటిని ప్రభువు సేవలో ఉపయోగించడం)

# పలుకుబడి
# INFLUENCE



...(ప్రభువు యొక్క కోత పనుల్లో ప్రజలందరితో బహిరంగముగా మాట్లాడే సామర్థ్యాన్ని ఉపయోగించడం)



# మానసిక ప్రతిభ
# MENTAL TALENTS

...(బోధించడం, చిత్రలేఖనం, తగు సలహాలు ఇవ్వడం, తర్జుమా చేయడం మొదలైనవాటిని ప్రభు సేవకొరకు చేయడం)

ఇప్పుడు గుర్తించు కొందాం **ఒకరు తమకు కలిగియున్నవి యేదో వాటిని మాత్రమే** సమర్పించగలరు.

దానిని క్రింది వాక్యంలో చదువుదాం-

**లూకా. 12:48**

“...ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు...”


**ఇది ప్రతి ఒక్కరికి తాము ఏమి ఏమి కలిగియున్నారో వాటి మేరకు అంచనాలు వేసుకోవాలి. మరియు అందువలన అతని/ఆమె యొక్క సమస్తమును బలిపీఠముపై సమర్పించుకోవాలి.**

ఇప్పుడు ఇలాంటి సమర్పణ క్రైస్తవ జీవితం – **నిబంధనతో** ప్రారంభమౌతుంది.

దీనిని క్రింది వాక్యంలో చదువుకుంటాం-

**కీర్తనలు. 25:14**

**“యెహోవా మర్మము ఆయనయందు భయభక్తులు గల వారికి తెలిసియున్నది ఆయన తన నిబంధనను వారికి తెలియజేయును.”**



అవును! ఈ నిబంధన...ఒక **రహస్యమైన నిబంధన** !

ఇప్పుడు ఈ ప్రపంచంలో చేసిన **“ఒడంబడికలు”** లేదా **“నిబంధనలకు”** అనేక ఉదాహరణలు కలిగియున్నాం.

బహుశా వాటిలో సర్వ సాధారణమైనది **పెళ్ళి నిబంధన** లేదా **వివాహ ఒడంబడిక**, ఇది పురుష్యుడు మరియు స్త్రీకి మధ్య ఏర్పరచబడుతుంది.

ఇటువంటి వివాహ ఒడంబడిక **అందమైన వేడుకగా** చేయబడును మరియు అనేక కుటుంబాలు మరియు స్నేహితులందరును అక్కడ హాజరై ఆ కార్యమునకు సాక్ష్యమిచ్చుటకు ఆహ్వానించబడ్డారు.

ఈ నిబంధన అంధమైన చిహ్నముల ద్వారా తెలియజేయబడుతున్నది, ఉదాహరణకు **పూలదండలను, ఉంగరాలను మార్చుకోవడం, దక్షిణ భారత దేశంలో వరుడు వధువు యొక్క మెడ/కంఠమునకు “తాళి” అని పిలువబడే ప్రత్యేకమైన గొలుసును** ముడివేయడం వంటి వాటి ద్వారా సూచించబడుచున్నది.



**ఈ వివాహ నిబంధన వలె ఈ "రహస్య నిబంధన" కూడా ఒక "అంధమైన చిహ్నములతో" చేయబడును - అది నీటిలో ముంచడం లేదా దానినే "బాప్తిస్మము" అని అంటాము.**

యొర్దాను నదిలో బాప్తిస్మము **పొందుకొనుటకు** బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా **యేసు చేసిన విధంగానే** ఇచ్చట కూడా బాప్తిస్మం పొందువారు దేవునితో నిబంధనను చేసుకొనుచున్నారు.

**ఇది ఎంతటి ఆశ్చర్యకరమైన చిహ్నము-**

బాప్తిస్మము అను ఈ **చిహ్నము**, బాప్తిస్మము పొందుకొనే వ్యక్తితోను, అతను ముందుకు రావడంలోను మరియు **నీటిలో అతను నడుము లోతువరకు** నిలబడడంలో ప్రారంభంమౌతుంది.



ఈ చిహ్నములు దేనిని సూచిస్తున్నది !

అవును! పరిశుద్ధ గ్రంథంలో మనం చదువుకున్న విధంగా నీళ్లు ఒక సూచనగా వుంది.

ప్రకటన **17:15**

**"...నీవు చూచిన జలములు ప్రజలను, జనసమూహములను, జనములను, ఆయా భాషలు మాటలాడువారిని సూచించును."**

అవును! ఇచ్చట "నీళ్లు"...**ప్రపంచాన్ని సూచించుచున్నది !!**

మరియు సగ భాగం నీటిలోను సగ భాగం నీటికి పైగాను నిలబడియుండడం మరియొక సంగతిని తెలియపరుస్తున్నది.



క్రింది వాక్యంలో దానిని చదువుకుందాం-

**యోహాను 15:19**

**"...మీరు లోకసంబంధులు కారు నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకొంటిని..."**

అవును! **<u>నీటిలోని ఈ స్థితి</u>** ప్రపంచంలోని క్రైస్తవుని స్థితిని **కచ్చితంగా** సూచిస్తున్నది.

**- లోకంలో వుండడం** (నీళ్లు)

**...అది మాత్రమే కాదు,** ఇచ్చట "లోకపు ఆత్మ(ఆలోచనలను)" సూచిస్తున్నది.

దీని తరువాత సంగతేమంటే **<u>నీటిలో చేతులు ముడుచుకొని నిలబడుతున్న స్థితి.</u>**

ఇది **బలి** కొరకు "వారికి వారే లోంగిపోవు" లేదా "తమను తామే సమర్పించుకొను" **పరిస్థితిని** సూచిస్తున్నది.


ఇప్పుడు ఒకరు **బాప్తిస్మమునకు** ముందుకు వస్తే తమంతట తామే బాప్తిస్మము పొందుకోలేరు

మనం తరువాతి సంగతికి వద్దాం, అది **నీటిలో ముంచే కార్యమును** చేసే ఎవరైనా ఒకరి గూర్చి తెలుసుకుందాం.

**(కొన్ని సందర్భాలలో స్త్రీలు మరియు లావైన వారికి బహుశా ఇద్దరు లేక ఇంకా ముగ్గురు కూడా అవసరమౌతుంది.)**

**ఇది దేనిని సూచిస్తున్నది?**

**నీటిలో ముంచే లేదా నిమజ్జనం చేసే వారిని, "శిరస్సు" యొక్క చిత్తమునకు** మనంతట మనము ఎవరు **అప్పగించుకొందుమో** ఆయనను, అనగా మన ప్రభువును మరియు బోధకుడైన యేసుక్రీస్తుని సూచించుచున్నది.



(**అపో. 9:16వ** వాక్యములో అపోస్తలుడైన పౌలుకు జరిగిన సంఘటనను చదువండి.)

అటు తరువాత **నీటిలోనికి** ఆ వ్యక్తిని **వెనుకతట్టుకు ముంచడం** అనునది, **మరణమును** – బాప్తిస్మం తరువాత క్రైస్తవ జీవిత ప్రయణములో మనుష్యుల **కోరికలను** మరియు **జీవిత అధికారములకు** తమకుతామే బలి చేయుటను సూచిస్తుంది.



ఈ దీనినే అపోస్తలుడైన పౌలు క్రింది వాక్యంలో తెలియపరుస్తున్నాడు.


కొలస్సీ. 3:3

**"...ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది."**

**చిట్ట చివరగా, నీటిలో నుండి మరల ఆ వ్యక్తి తెరపైకి లేవడంతో**

బాప్తిస్మమను విధానము ముగిస్తుంది.

**ఇది దేనిని సూచించుచున్నది?**



ఇది **"సమర్పణ ద్వారా నిబంధనను"** విశ్వాస్యతతో నెరవేర్చుట కొరకు క్రైస్తవుని **వాగ్దానములను** సూచిస్తున్నది.

దీనినే యేసు మాటలలో చదువుకుందాం–

**యోహాను. 6:44 – "...అంత్యదినమున నేను వానిని లేపుదును."**

అవును! ఇది విశ్వాసులందరికి **పరలోకపు ఆత్మీయ జీవితం** కొరకు, **వాగ్దానం చేయబడిన** పునరుత్థానం.

**యేసు క్రీస్తు వారి సంఘమునకు ఈ "బాప్తిస్మ మొక్కటే" - (ఎఫెసీ.4:5)**

తమిళ భాషయందు **"జ్ఞానస్నానం"** అనగా **నిర్ణీత** జ్ఞానము పొందిన **తరువాత** మునుగుట.



**రెండవ దశ/స్థితికి** చేరుకన్న **వారందరు** లేక **"ఏర్పరచబడిన"** స్థితిలోని వారు బోధకుని అడుగు జాడలను అనుసరించడానికి దేవునితో నిబంధన చేసిన వారు మరియు యేసు తనే ప్రత్యక్షముగా యొర్దాను నదిలో చేసిన విధంగా **నీటిలో మునుగునటువంటి బాప్తిస్మము** ఈ నిబంధనకు **చిహ్నముగా** లేదా **సూచనగా** ఉన్నది.

వారందరు తరువాత దేవుని ద్వారా ఒక పేరుతో పిలవబడ్డారని క్రింది వాక్యంలో చదువగలము –

**కీర్తనలు. 50:5**

**"బలిర్పణ చేత నాతో నిబంధన చేసికొనిన నా భక్తులను నాయొద్దకు సమకూర్చుడని..."**

అవును! అపో. పౌలు వ్రాసిన పత్రికలో **ప్రతి** అక్షరం వీరందరిని లేదా **ఈ క్రైస్తవ తరగతికి చెందిన వారిని** సూచిస్తుంది.

**(చదవండి – 1 కొరంథీ 1:2, ఫిలిప్పీ 1:1, కొలస్సీ 1:2 )**

అందువలన యేసు యొక్క అనుచరులు ఒడంబడిక బంధములో ఉన్న **"ఏర్పరచబడిన"** తరగతి – **"భక్తులు(SAINTS)** లేదా **పరిశుద్ధులు"** అని పిలువబడుచున్నారు.

ఈ **"పరిశుద్ధులను(SAINTS)"** గూర్చి క్రింది వాక్యములో చదువుదాం–

**2 కొరంథీ. 5:17**

**"కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి..."**

అవును! ఇచ్చట **"క్రీస్తునందు"** అనునది **"ఒడంబడిక సమర్పణను"** సూచించుచున్నది మరియు ఇటువంటివారు పరిశుద్ధాత్మను, **"నూతన మనస్సును"** పొందుకొనుట ద్వారా "నూతన సృష్టి" అవుతారు –

ఇట్టి మనస్సు **"సకల విషయములను"** (ఆశలు, లక్ష్యాలు మరియు ఆశయాలు) **క్రొత్తవిగా** చేయును - **భూసంబధమైన** కార్యముల కంటే **ఆత్మీకమైన** మరియు **పరలోక** సంబధమైన కార్యములు క్రొత్తవి అగును.

అవును! ఇటువంటి క్రైస్తవ **"అనుచరులు"** **"నూతన మనస్సును"** మరియు...**"పాత మనస్సును"** కూడ కలిగియుంటారు.

ఒకటి **ఆత్మీయపరంగా**...మరొకటి **భూలోకపరంగా** వుంది.

ఇప్పుడు ఆ రెండునూ శరీరాన్ని నియంత్రించాలని ప్రయత్నిస్తున్నది. దీనిని క్రింది వాక్యంలో చదువుకుందాం-

**కొలస్సీ. 3:9,10**


**"ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి ఏలయనగా <u>ప్రాచీనస్వభావమునుదాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి</u> జ్ఞానము కలుగునిమిత్తము దాని సృష్టించినవాని పోలికచొప్పున నూతనపరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొనియున్నారు."**

**ఇక్కడ ! ఇది చాలా స్పష్టంగా వుంది!**

ఒక **"నూతన వ్యక్తి"** (**ఆత్మీయమైన స్వభావం**) తప్పక ఎదుగుతూ వుండాలి మరియు **"పాత వ్యక్తిని"** (**<u>బలియైన</u> భూలోకపు మనస్సు**) అణచి వేయాలి.


ఇది క్రైస్తవుని **<u>లోపల పోరాటంగా</u>** అవుతుంది!

ఇట్లు ఎవరైతే **"ఏర్పరచబడిన"** దశకు లేదా స్థితికి ప్రవేశిస్తారో వారు **"భక్తులు** లేదా **పరిశుద్ధులు"** మరియు **"నూతన సృష్టి"** అని పిలువబడుతారు.



**అవునండి! "పిలువబడిన" వారితో లేదా "విశ్వాసులతో" పోల్చితే వారి యొక్క జ్ఞానంలోను, అవగాహనలోను మరియు జీవిత విధానంలోను గొప్ప వ్యత్యాసాన్ని ఈ "ఏర్పరచబడిన" వారు కలిగియుంటారు.**

ప్రస్తుతం ! సువార్త యుగంలోని సంఘము యొక్క భాగములను యుగాల చిత్రపటం నందు చూద్దాం.




సువార్త యుగంలో శిరస్సులేని పిరమిడ్(pyramid) ఆకారము అపరిపూర్ణతను సూచిస్తుంది, అదియే ప్రస్తుతం మాంసములో ఉన్న సంఘము యొక్క స్థితి.

పరలోకమందున్న ప్రభువైన యేసు క్రీస్తు సంఘానికి అదృశ్యమైన "శిరస్సు"గా ఉన్నాడు. (ఎఫెసీ 1:22 )

## ప్రస్తుతం ఇచ్చట చూస్తున్న సంఘము <u>నాలుగు</u> భాగాలు కలిగియున్నది, అవి -m,n,p మరియు q

### అవి దేనిని సూచిస్తున్నది?

ఇప్పుడు ఒకదాని తరువాత మరొక దానిని  చూద్దాం-




ఇదంతయు(q అనే అక్షరమును గుటిపెట్టుచున్న రేఖను గమనించండి) మానవుని పరిపూర్ణతను లేదా పాప విమోచనను లేదా **నీతిమంతులుగా తీర్చబడుటను** సూచించు N అను సమతలమైన రేఖ క్రింద ఉన్నది. (ఒకరి పాప క్షమాపణ ద్వారా పొందిన పరిపూర్ణతగా పరిగణించబడుతుంది. )

యేసుపై **విశ్వాసం** ద్వారా పాప విమోచన లేదా **పాపము నుండి క్షమాపణ** కలిగింది. **(రోమా 5:1)**

కాని ఈ **తరగతి వారికి కనీసం** యేసుపై విశ్వాసమైనను, అతని విమోచన క్రయధనం పట్ల **నమ్మకమైనను ఉండదు**, అయినప్పటికి నమ్మకము విషయములో క్రైస్తవుడు కాదు కాని నామము ధరించుకొనుట యందు క్రైస్తవుడని చెప్పుకొందురు.

వీరందరు యేసుకంటే మరియు దేవుని మాటలకంటే ఎక్కువగా **విజ్ఞానమును** మరియు **శాస్త్రీయ సిద్ధాంతములయందు** నమ్మకముంచువారు.



**వీరందరు "వేషధారులు" మరియు...నిజమైన అవిశ్వాసులు.**



**"దేవుడు లేడు"** అను సిద్ధాంతాల ద్వారా మరియు **డార్వినియన్ పరిణామ సిద్ధాంతం** ద్వారా **"అవిశ్వాసుల"** ఎన్నిక అధికమగుచున్నది.

మరియు ఇప్పుడు **దేవుని వాక్యం బోధించే** వారు కూడా ఈ తరగతి యందు అధిక సంఖ్యలో ఉన్నారు. దీనిని క్రింది వాక్యంలో చదువుకుందాం.

**2 కొరింథీ. 2:17**

**"...unlike so many , <u>we do not peddle the word of God for profit"</u>** – (New International Version)

**"మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక,..."**

యన్ఐవి బైబిలు ప్రచురణలో **"అనేకుల వలె మేము, లాభం కొరకు దేవుని వాక్యమును బలవంతంగా ప్రజల మీద రుద్దము"** అని తర్జుమా చేయబడియున్నది. సరి చూసుకొని చదవండి.

అవును! వీటిలో పాఠశాలలు, ఆస్పత్రులు మరియు కళాశాలలు వంటి అనేకమైన క్రైస్తవ **సంస్థలు** ఉన్నాయి. ఇక్కడ వాటిని నడుపుతున్న వారికి **ఆత్మీయమైన** విషయాల కంటే **భూసంబంధమైన** విషయాలపై అధిక **దృష్టిని** మరియు **ఆసక్తిని** కలిగియున్నారు. దేవుని వాక్యమునకు సబంధించిన కర్యములపై ఎటువంటి ఆసక్తి లేదని అనేకులు ఒప్పుకుంటారు.

అనేక మంది పాస్టర్లు మరియు **"దేవుని సేవకులు"** దేవుని ప్రేమ లేదా...**సత్యము** నిమిత్తము బోధనలు **చేయక** పలుకుబడి, ధనం, ఘనత మొదలైన వాటిని ఆశించి బోధిస్తున్నారు. **ఇంకా యేసు మరణం గురించి మరియు ఆయన లోక రక్షకుడిగా ఉండుట యందు వారు వ్యక్తిగత సందేహాలను వ్యక్తం చేస్తారు.**



ఇప్పుడు మనం రెండవ సమూహానికి లేదా వర్గమునకు లేదా గుంపుకు వచ్చియున్నాము –

ఇది(**p** అనే అక్షరమును గురిపెట్టుచున్న రేఖను గమనించండి) చిత్రపట్టంలో **N** అను సమతల రేఖపై ఉన్నది లేదా యేసుపై మరియు ఆయన యొక్క కల్వరి సిలువ మరణం నందు విశ్వాసం కలిగియున్నందువలన **నీతిమంతుల** సమతల రేఖపై ఉన్నది.

వీరే **"విశ్వాసులు"** అని పిలువబడు క్రైస్తవ తరగతికి చెందినవారు.

వీరే అధిక సంఖ్యలో ఉన్నవారని ఇదివరకే చదివియున్నాము –
**"పిలువబడన వారు అనేకులు"**

వివిధ లోక సంఘాలంతటిలోను **అధిక శాతం** క్రైస్తవులు ఈ **తరగతికి** చెందిన వారే.

ఇప్పుడు మనం మూడవ సమూహానికి లేదా వర్గమునకు వచ్చియున్నాము –



ఇక్కడ సంఘము యొక్క **రెండు** భాగాలు(అక్షరమును గురిపెట్టుచున్న రేఖను గమనించండి) **M** అనే సమతల రేఖకు పైగా చూడవచ్చును.



**M అనే సమతల రేఖ దేనిని సూచిస్తుంది?.**

ఇది "నీతిమంతులుగా తీర్చబడిన వారు" అనగా '**N** సమతల రేఖ పైన మరియు **L** సమతల రేఖకు క్రింద ఉన్నట్లు చూడగలము.

ఉనికిలో ఉన్న పరలోక జీవుల యొక్క **ఆత్మీయ స్వభావమును** ఈ **L** సమతల రేఖ సూచిస్తుంది – **పరలోకమందు ఆత్మ జీవులు** ఎవరనగా కెరూబులు, సెరూపులు మరియు వివిధ దేవదూతలు.

కాబట్టి పరిపూర్ణముగా **నీతిమంతులుగా తీర్చబడిన మానవ సమతల రేఖకు** మరియు ఆత్మీయమైన పరలోక సమతల రేఖకు **మధ్యలో** ఈ **M అనే సమతల రేఖ** ఉన్నది.

ఇది **నీతిమంతులుగా** తీర్చబడిన మానవ స్వభామును **వదులుకున్న** లేదా వెనుతిరిగిపోయిన క్రైస్తవులను సూచిస్తుంది, దీన్ని గురించి క్రింది వాక్యములో చదువగలము.

**రోమా. 12:1**

**"..., పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని..."**

అవును! ఈ సమతల రేఖపై ఉన్నవారిని "నూతన సృష్ట" అని అంటారు, వీరు **మాంసముతో ఉన్నను** ఆత్మీయమైన మనస్సు గలవారు, **మరియు వారు** పునరుత్థానంలో పరలోకపు ఆత్మీయమైన శరీరములను **పొందుకుంటారు.**

**అవును ఇది "సమర్పణ ద్వారా నిబంధన" చేయునప్పుడు ప్రతిష్ఠలోనికి ప్రవేశించు స్థితి మరియు ఇది నీటిలో మునిగి తీసుకునే బాప్తిస్మమునకు సూచనగా ఉన్నది.**

వీరందరు క్రైస్తవులలో **"ఏర్పరచబడిన"** తరగతికి చెందినవారు మరియు వారిని విశ్వాసుల యొక్క **"పిలువబడిన"** తరగతితో పోల్చుకుంటే వారు కొద్దిమందే, దీనిని క్రింది వాక్యములో చదువగలము-

" ఏర్పరచబడన వారు కొందరే"

కాబట్టి చిత్రపటంలో **m** మరియు **n** అనే అక్షరాలు సంఘము యొక్క **"ఏర్పరచబడిన"** తరగతిని సూచిస్తుంది (గురిపెట్టుచున్న రేఖను గమనించండి).

**అవును! వీరందరు క్రీస్తును <u>వెంబడించేవారు</u> !**

వారు వట్టి **"విశ్వాసులు"** మాత్రమే **కాదు** కాని, క్రైస్తవ అభివృద్ధిలో యేసుని **అనుసరించేవారగుటకు ఒక అడుగు ముందుకు వేసినవారు.**


**వారెందుకు రెండు సముహాలుగా లేదా వర్గాలుగా లేదా గుంపులుగా ఉన్నరు?**

**దీనికర్థమేమి?**




**ఈ ప్రశ్నలకు** జవాబును తరువాతి పాఠమైన **"క్రీస్తు సంఘము" యొక్క రెండవ భాగంలో** వివరంగా ధ్యానించుకుందాం.

**-ఆమెన్-**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST  E-mail: thekingdom1_6@yahoo.com